**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేది : 05 డిశంబరు,2020.**

**శ్రీయుత జగన్మోహన్ రెడ్డి గారికి,**
**గౌరవ ముఖ్యమంత్రి,**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.**

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం :** **ప్రభుత్వ విద్యా సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, పార్ట్‌టైం మరియు గెస్ట్ లెక్చరర్ల మరియు 1908& 2008 డీఎస్సీలలో సెలెక్ట్ అయిన టీచర్ల రిక్రూట్‌మెంట్ గురించి మరియు ప్రైవేటు రంగంలో పని చేస్తున్న టీచర్స్, లెక్చరర్స్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ...**

ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, పార్ట్ టైమ్ మరియు గెస్ట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలని, అదే విధంగా కరోనా లాక్ డౌన్ నేపథ్యంలో 8 నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న టీచర్స్, లెక్చరర్స్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్‌ని ఆదుకోవాలని కోరుతున్నాము. తద్వారా ద్వారా రాష్ట్రాన్ని విద్యాభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంది.

ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లకు 2019–20 విద్యా సంవత్సరంలో 12 నెలల కాలానికి ఉత్తర్వులు విడుదల చేశారు. కానీ 2020–21 సంవత్సరానికి నేటి వరకు ఉత్తర్వులు విడుదల కాలేదు. వారిని రెన్యువల్ చేయాలని, వెంటనే వేతనాలు చెల్లించాలనే సమస్యని గతంలో మీ దృష్టికి తీసుకొచ్చారు. కానీ ఇప్పటికీ జీవో విడుదల కాలేదు. అయినప్పటికీ వారు కాలేజీలకు హాజరవుతూ ఆన్‌లైన్‌లో బోధిస్తున్నారు.

1995 నుంచి 2004 మధ్యకాలంలో ఖాళీయైన ప్రభుత్వం ఉద్యోగాల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా భర్తీ చేసే ప్రక్రియ ప్రారంభించారు. 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ కాంట్రాక్టు ఉద్యోగుల మరియు అధ్యాపకుల సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తామని వాగ్దానం చేసి, మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. కానీ వీరిని రెగ్యులరైజ్ చేయలేదు. మీరు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, గెస్ట్ లెక్చరర్స్‌ని రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉపసంఘం నియమించారు. రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 3,200 మంది 15 నుంచి 20 ఏళ్ళుగా పని చేస్తున్నారు. డిగ్రీ కళాశాలలో 400 మంది, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 300 మంది, ఎయిడెట్ కళాశాలల్లో 3,000 మంది, గురుకుల విద్యాలయాల్లో 2,100 మంది, గిరిజన గురుకులాల్లో 1400 మంది, ఆంధ్రప్రదేశ్ గురుకులాల్లో 500 మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరందరూ రెగ్యులరైజ్ చేయడానికి కావలసిన విద్యార్హతలు కలిగి ఉన్నారు. వీరికి ఎన్నికల ముందు తమరు ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజ్ చేయాలని, వేతనాలు ఇవ్వాలని కోరుతున్నాము.

రాష్ట్రంలోని 471 ప్రభుత్వ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా అంటే గెస్ట్ లెక్చరర్స్‌గా 1100 మంది గత 7 సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు. వీరికి గత మూడు సంవత్సరాల నుంచి అంటే 2017–18 విద్యా సంవత్సరం నుంచి 2019–20 విద్యా సంవత్సరం వరకు పూర్తి వేతనాలు చెల్లించలేదు. కాలేజీలు తమ వద్ద ఉన్న కొద్దిపాటి నిధులతో అరకొర వేతనాలు ఇచ్చి పనిచేయిస్తూ వచ్చాయి. 3 సంవత్సరాలకు సంబంధించిన వేతనాల వివరాలు కంప్యూటర్ ఫైనాన్స్ నెంబర్ 119782 డిపార్ట్‌మెంట్ వద్ద పెండింగ్‌లో ఉన్నది. గడిచిన మూడు సంవత్సరాల వేతనాలు చెల్లించాలని, ఈ విద్యాసంవత్సరం

నుంచి అవర్లీ బేసిస్ మీద కాకుండా విద్యా సంవత్సరం పొడుగునా పని చేసే కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పరిగణించాలని, తగు వేతనాలు నిర్ణయించాలని కోరుతున్నాము.

రాష్ట్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుమారు 800 మంది అతిథి అధ్యాపకులుగా (గెస్ట్ ఫ్యాకల్టీగా) 20 సంవత్సరాల నుంచి అతి తక్కువ వేతనంతో రోజంతా పని చేస్తున్నారు. కానీ వీరికి నెలకు 14,500 మాత్రమే వేతనంగా, సంవత్సరంలో 6 లేదా 7 నెలలు మాత్రమే చెల్లిస్తున్నారు. ఆ వేతనం కూడా గడిచిన 9 నెలలుగా చెల్లించడం లేదు. కావున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీలను రెన్యువల్ చేసి కొనసాగించాలని, వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులకు వర్తించే అన్ని సౌకర్యాలు వీరికి కూడా వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ మహాత్మా బాపూ జ్యోతిరావ్ పూలే గురుకుల విద్యాలయాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ జిఎంసి బాలయోగి గురుకుల విద్యాలయాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలలో దాదాపుగా 5,300 మంది గెస్ట్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు పని చేస్తున్నారు. వీరిని 2004లో నాటి ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారు నియమించారు. వీరి వేతనాలు నామమాత్రంగా ఉన్నాయి. 2020 మార్చి నుంచి లాక్‌డౌన్ కాలంలో వీరికి జీతాలు లేకపోవడంతో వీరి కుటుంబాలు తీవ్ర ఆర్థిక సుడిగుండంలో ఉన్నాయి. రెగ్యులర్ అధ్యాపకులతో సమాన అర్హతలు కలిగి సమాన పని చేస్తున్న వీరికి, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి.

రాష్ట్రంలోని 177 ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ పోస్టులను మరియు ఆర్థిక శాఖ అనుమతి రానందున శాంక్షన్ చేయని 83 ప్రిన్సిపాల్ పోస్టులతో కలిపి మొత్తం 260 జూనియర్ కళాశాలలు, ప్రిన్సిపాల్ లేకపోవడంతో ఇన్‌చార్జ్‌లతోనే నడుస్తున్నాయి. దీనివలన కాలేజీలలో అభివృద్ధి, చదువుల్లో నాణ్యత కుంటుపడింది. ప్రమోషన్స్ కూడా లేకుండా పోయాయి. అందువలన ఖాళీగా ఉన్న 260 జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ పోస్టులను ఇంటిగ్రేటెడ్ సీనియారిటీ ప్రాతిపదికన భర్తీ చేయాలని విజ్ఞప్తి.

1998 డీఎస్సీలో అర్హత సాధించిన 4,534 మంది అభ్యర్థులు టీచర్ ఉద్యోగం కోసం 22 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు. మీ పాదయాత్ర సందర్భంగా, వారి సమస్య పరిష్కరిస్తామని మీరు ఇచ్చిన హామీ మేరకు, వారికి ఉద్యోగాలు ఇవ్వాలని, వీరు మరో 10 సంవత్సరాల్లో రిటైర్ అవుతారు కాబట్టి తద్వారా మరికొంత మంది కొత్త నిరుద్యోగులకు, పదేళ్లలోనే ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. కావున 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు పోస్టింగ్ ఇచ్చి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

2008 డీఎస్సీలో అర్హత సాధించిన 4,657 మందిలో 2,193 మంది అభ్యర్థులు జాయిన్ అవ్వడానికి అంగీకార పత్రాలు ఇచ్చారు. విద్యా శాఖ, న్యాయ శాఖ, మరియు ఆర్థిక శాఖ వీరిని తీసుకోవడానికి అనుమతించి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కొన్ని నెలల క్రితమే ఫైనాన్స్ సెక్రెటరీకి ఫైల్ (ఫైల్ నెం: 856726/612833) కూడా పంపారు. నేటి వరకు వీరిని రిక్రూట్ చేయలేదు. 12 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వీరిని రిక్రూట్ చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

విజయనగరం మహారాజా కళాశాల 1879లో ప్రారంభించబడి, స్వాతంత్రానంతరం ఎయిడెడ్ కాలేజీగా మారి, వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దటమే కాకుండా, 4000 మంది విద్యార్థులకు విద్యనందిస్తూ, 200 మంది అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి ఉపాధి కల్పిస్తున్నది. విజయనగరానికి విద్యానిలయంగా ఉన్న ఈ సంస్థ ఈ సంవత్సరం అడ్మిషన్లు తీసుకోకపోవడం ద్వారా వచ్చే రెండేళ్లలో కళాశాలను పూర్తిస్థాయిలో మూసివేయడానికి కావాల్సిన రంగం సిద్ధం చేసింది. జమీందారీలు రద్దయినా, విద్యాసంస్థల నిర్వహణ కోసం వేల ఎకరాల భూమిని మాన్సాస్ ట్రస్ట్ క్రిందే ఉంచడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహారాజా కాలేజీని స్వాధీనం చేసుకోవాలని, ఇంటర్ మరియు డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించాలని, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, ఎంతో వెనుకబడిన విజయనగరం జిల్లా ప్రజల విద్యాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

రాష్ట్రంలో ప్రభుత్వరంగంతోపాటు, ప్రైవేటు రంగం కూడా విద్యాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 30 లక్షల మంది పాఠశాల విద్యార్థులతోపాటు, దాదాపుగా 80 శాతం పైగా విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నది. ప్రైవేటు విద్యాసంస్థల్లో పని చేస్తున్న 5 లక్షల మంది టీచర్లు, లెక్చరర్లు మరియు నాన్–టీచింగ్ స్టాఫ్ గత 8

నెలలుగా లాక్ డౌన్ కారణంగా జీతాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. కొందరు గుండె ఆగి చనిపోతే, మరికొందరు ఆత్మహత్యలు చేసుకున్నారు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో వారిని నెలకు 10,000 కరోనా భృతి ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

విద్యా రంగంలో ఉన్న ఈ క్రింది ప్రధాన సమస్యలను పరిష్కరించాలని వినతి :

**(1)** ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్స్‌ని రెన్యువల్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, కరోనా లాక్‌డౌన్ కాలంలో కూడా జీతాన్ని ఇవ్వాలని,

**(2)** వివిధ ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న 10,900 మంది కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, పార్ట్ టైమ్ మరియు గెస్ట్ లెక్చరర్స్ మరియు ఎయిడెడ్ కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యలు పరిష్కారం చేయాలని,

**(3)** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ అధ్యాపకుల 3 సంవత్సరాల వేతన బకాయిలను చెల్లించాలని, వీరిని కూడా కాంట్రాక్టు అధ్యాపకులుగా పరిగణించి వేతనాలు నిర్ణయించాలని,

**(4)** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న 800 మంది గెస్ట్ ఫ్యాకల్టీలను రెన్యువల్ చేసి కొనసాగించాలని, వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులకు వర్తించే అన్ని సౌకర్యాలు వీరికి కూడా వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

**(5)** ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ మహాత్మా బాపూ జ్యోతిరావ్ పూలే గురుకుల విద్యాలయాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ జిఎంసి బాలయోగి గురుకుల విద్యాలయాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలలో పనిచేస్తున్న దాదాపుగా 5300 మంది గెస్ట్ ఉపాధ్యాయులు, అధ్యాపకులను రెగ్యులర్ అధ్యాపకులతో సమాన అర్హతలు కలిగి, సమాన పని చేస్తున్న వీరికి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి.

**(6)** ఖాళీగా ఉన్న 260 ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ పోస్టులను ఇంటిగ్రేటెడ్ సీనియారిటీ ప్రాతిపదికన భర్తీ చేయాలని విజ్ఞప్తి.

**(7)** 1998 డిఎస్సీలో క్వాలిఫై అయ్యి, 22 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న అభ్యర్థులకు పాదయాత్రలో మీరు ఇచ్చిన హామీ మేరకు పోస్టింగ్ ఇవ్వాలని, అలాగే 2008 డీఎస్సీలో అర్హత సాధించిన 4,657 మందిలో జాయిన్ అవ్వడానికి అంగీకార పత్రాలు ఇచ్చి, అన్ని శాఖలు అనుమతినిచ్చిన మరియు 12 ఏళ్లుగా ఎదురుచూస్తున్న 2,193 మంది అభ్యర్థులను రిక్రూట్ చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.

**(8)** 1879లో ప్రారంభించబడి, స్వాతంత్రానంతరం ఎయిడెడ్ కాలేజీగా మారి, వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దటమే కాకుండా, 4000 మంది విద్యార్థులకు విద్యనందిస్తూ, 200 మంది అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి ఉపాధి కల్పిస్తున్న విజయనగరం మహారాజా కళాశాల ఇంటర్ మరియు డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించాలని, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, ఎంతో వెనుకబడిన విజయనగరం జిల్లా ప్రజల విద్యాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని విజ్ఞప్తి.

**(9)** కరోనా లాక్ డౌన్ కారణంగా గడిచిన 8 నెలలుగా జీతాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న ప్రైవేటు విద్యా సంస్థల్లో పని చేస్తున్న 5 లక్షల మంది టీచర్లు, లెక్చరర్లు మరియు నాన్-టీచింగ్ స్టాఫ్‌కి నెలకు 10,000 రూపాయల కరోనా భృతి ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి